కథ

# మూడో నేత్రం

**డాక్టర్ దర్భా సత్యనారాయణ మూర్తి**

''కిరణ పుంజాల కాం విశ్లేషణతో
ప్రకృతికాంత లలిత ల త లతాంత
ఘన లాస్య విన్యాసాన్ని
మనఃపటలంపై ఆవిష్క ంచి
ప్రపంచాన్ని మనలోకి తీ సుకెళ్ళేవి కళ్ళే...
ప్రపంచంలోకి మనను సుకెళ్ళేవి కళ్ళే!''

బ్రెయిలీ లిపిలో ఉన్న ఆ వాక్యా చదివి సునీతకేసి చూశాను.

ఆమె కళ్ళలో నీటి బిందువొకటి రడానికి సిద్ధంగా ఉంది.

దుఃఖాన్ని నిగ్రహించుకోవడానికి మె శాయశక్తులా ప్రయత్నిస్తోంది.

పెళ్ళయిన ఇన్ని రోజులలోనూ తన అంధత్వాన్ని గురించి పెద్దగా బా పడడం నేనెప్పుడూ చూడలేదు.

అసలు ఆమెలో కనబడిన ధైర్యమ , ఆత్మవిశ్వాసమే నన్ను ఆకర్షించా యి. పెళ్ళయిన తరువాత కూడా ఆమె అంధత్వం నన్నుగా ఆమెనుగానీ ఏ విషయంలోనూ ఇబ్బంది పెట్టలేదు.

భౌతికమైన నేత్రాలను మించిన మ నేత్రం ఆమెకుంది.

మా ఇద్దరి మధ్య మంచి కమ్యూని షన్ ఉంది.

మేం ఆనందంగా ఉండడానికి అ చాలు.

పాప పుట్టిన తరువాత మాత్రం పాప ఆటలు చూడలేకపోతున్నానని బాధపడేది. ను ఆమెను ఓదార్చి మా పాప ఎలా పాకుతోందీ, ఆడుతోందీ వర్ణించి చెప్పేవాడిని. మెల్లగా ఆ పెషన్ లోంచి బయటపడింది.

మళ్ళీ ఇపుడెందుకిలా..

సునీత చేతిని నా చేతిలోకి తీసుకు ను.

ఆమె మెల్లగా, ''పాప డాన్స్ ఎలా స్తోందండీ'' అంది.

నాకప్పుడు అర్థమయింది ఆమె బ కు కారణమేమిటో.

మా ఎదురుగా స్టేజి మీద మా ఆ పాప రమ్య 'అరంగేట్రం' జ గుతోంది.

ఆ ఆడిటోరియంలో ఉన్న రెండొం ల మంది మా పాప డాన్స్ చూ న్నారు.

ఒక్క సునీత త..ప్ప!

అందుకే ఆమె ఆవేదన.

''మన రమ్య డాన్స్ బాగా చేస్తోం సునీతా. పింక్ కలర్ డ్రెస్‌లో అ గులాబి పువ్వులా ఉంది. అదిగో ఇపుడే కీర్తన మొదలయి ది. బుల్లి బుల్లి పాదాలతో భలే డుగులు వేస్తోంది'' లో గొంతుతో చెబ్తూనే ఉన్నాను.

సునీత ఆవేదనగా నా భుజంపై త వాల్చింది.

కొద్దిసేపటికి నాట్యం పూర్తయింది.

హాలంతా చప్పట్లతో నిండిపోయిం

సునీత కూడా అప్పటికి సర్దుకుని మూలుగా అయిపోయింది. ఆ కు తన బాధ ఎవరి దగ్గరా..ముఖ్యంగా మా పాప దగ్గర కన డడం ఇష్టం లేదు.

★★★

మేమిద్దరం నెమ్మదిగా లేచి స్టేజి వె క ఉన్న గ్రీన్ రూమ్‌లోకి వెళ్ళాం.

''రమ్యా..డాన్స్ చాలా బాగా చేశ మ్మా..వచ్చే నెలలో నీ బర్త్‌డే డా వస్తోంది. నీకేం ప్రెజెంట్ కావాలి-ఇస్తాను'' అన్నాను.

రమ్య మాట్లాడకుండా ఏదో ఆలోచి స్తోంది.

నేను మళ్ళీ అడిగాను.

''డాడీ'' అంది ఏదో నిర్ణయానికి చ్చిన దానిలాగా.

''చెప్పమ్మా'' అన్నాను ఆమెను ద గా తీసుకుని.

''డాడీ..నేనడిగిన గిఫ్ట్ తప్పకుం డా ఇస్తారా'' అంది.

''తప్పకుండానమ్మా..నువ్వు ఏదడి నా సరే..''

''అయితే డాడీ..నా డాన్స్ అమ్మ చూడాలి'' అంది.

నాకు ఒక్కక్షణం అర్థం కాలేదు.

''ఏమిటీ'' అన్నాను.

''అవును డాడీ. నాకు కావలసిన బహుమతి..అమ్మ చూడగలగడం'' స్థిరంగా అంది రమ్య.

నేను సునీతకేసి చూశాను.

ఆమె ముఖం ఎప్పటిలాగే నిర్మలంగా కనిపిస్తోంది.

కానీ..ఆ నిర్మలత్వం వెనక ఆమె తనను తాను సంభాళించుకోవడానికి ఎంత కష్టపడుతుందో నాకు తెలుసు.

''డాడీ..నువ్వు అందరికీ ఆపరేషన్లు చేసి కళ్ళు తెప్పిస్తావుకదా..మరి అమ్మకెందుకు తెప్పించవు'' అంది మా పాప, అమాయకంగానూ, నిష్ఠూరంగానూ.

మా పాపకెలా చెప్పను?

అంధత్వంలో రకాల గురించీ..ఆపరేషన్లతో నయం చేయగలిగే వాటి గురించీ... అమ్మను నాకంటే సీనియర్ సర్జన్లు చాలామంది చూసి ఆపరేషన్‌తో నయం కాదని చెప్పారనీ..ఎలా చెప్పను!?

ఒక్క నిమిషం ఆలోచించి, ''తెప్పిస్తాను'' అన్నాను.

''థాంక్స్ డాడీ''- నా చేతిని ముద్దుపెట్టుకుంటూ అంది.

★★★

తరువాతి కొద్ది రోజులు నేను క్లినిక్‌కి అసలు వెళ్ళలేదు. పూర్తిగా లైబ్రరీలోనే గడుపుతున్నాను. టేబుల్ మీదున్న రిపోర్ట్‌లు..చుట్టూ చెల్లా చెదురుగా పడి ఉన్న రకరకాల రిఫరెన్స్ పుస్తకాలు..సునీతకు ఆపరేషన్ ద్వారా చూపు తెప్పించడం అసాధ్యమన్న విషయాన్ని పదే పదే గుర్తు చేస్తున్నాయి.

పుస్తకాలూ..ఆపరేషన్లూ..పరిధులూ, చప్పున నాకొకటి స్ఫురించింది. ఎపుడూ ఒకే రకమైన పరిధిలో ఎందుకు ఆలోచించాలి?! రిస్క్ తీసుకుంటే...

ఎప్పుడూ ఒక పద్ధతిలోనే ఆలోచించడానికి అలవాటుపడితే-పరిణామక్రమంలో మనం సాధించే మేధస్సుకు అర్థమేముంది?

నాకొచ్చిన ఆలోచన పట్ల నాకు భయమెంతుందో, ఆశ కూడా అంతే ఉంది.

వెంటనే అన్ని కోణాల్లోంచి ఆ ఆలోచనను విశ్లేషించడం ప్రారంభించాను.

పుస్తకాలలోంచీ, కంప్యూటర్ల లోంచీ, ఇంటర్నెట్‌లోంచీ-నాకు కావలసిన వివరాలు సేకరించడానికి మరో రెండు రోజులు పట్టింది. వివరాలన్నీ సేకరించడం పూర్తి కాగానే థామస్‌కి ఫోన్ చేశాను.

థామస్ నా స్నేహితుడు. ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్..థామస్ రాగానే అతనికి నా ఆలోచన చెప్పాను.

నన్నో పిచ్చివాడిని చూసినట్టు చూశాడు.

''ఎలా!'' అన్నాడు ఆశ్చర్యం నుండి తేరుకుని.

''థామస్..మన కన్ను పని చేసే విధానం ముందు చెబుతాను విను. బయటి నుండి కాంతి కిరణాలు కంటిమీదున్న కార్నియా అనే పలుచని పొరమీద పడతాయి. వెంటనే అది కంటిలోని లెన్స్ ద్వారా లోపలకు ఫోకస్ అవుతాయి. అలా ఫోకస్ అయిన కాంతి కిరణాలు కంటి లోపలున్న రెటీనా అనే పొరమీద పడతాయి. ఈ రెటీనా అన్న పొర నిండా కొన్ని వేల నాడీకణాలు రిసెప్టార్లు ఉంటాయి. అవి తమ మీద పడిన కాంతిని విద్యుత్ సిగ్నల్స్‌గా మారుస్తాయి. ఆ సిగ్నల్స్ అన్నీ 'ఆప్టిక్ నెర్వ్' అన్న నరం దగ్గర ఏకమై-ఆ నరం ద్వారా మెదడును చేరుకుంటాయి. మెదడులో ఈ సిగ్నల్స్ తిరిగి దృశ్యాలుగా మార్చబడతాయి. అంటే-ఇంచుమించుగా-టీవీ స్టూడియోలో తీసిన దృశ్యం, సిగ్నల్స్‌గా మారి, కేబుల్ ద్వారా మన టీవీలోకి వచ్చి తిరిగి దృశ్యంగా మారడమన్నమాట. కొంతమందికి కార్నియాలో లోపం వలన అంధత్వం రావచ్చు. అలాంటి వారికి కార్నియల్ ట్రాన్స్‌ప్లాంట్ ద్వారా నయం చేయవచ్చు. నేత్రదానం అంటుంటామే-అదన్నమాట. అలాగే లెన్స్‌లో ఏదయినా లోపమున్నా, తొలగించి కృత్రిమ లెన్స్ అమర్చే అవకాశముంది'' అన్నాను.

''నిజమే. కాని ఇపుడు సునీతకు ఏ దశలో లోప

ముంది మరి'' అన్నాడు థామస్.

''సునీతకు రెటీనా మీదున్న రిసెప్టార్లు, లెన్స్ కూడా పుట్టుకతో దెబ్బ తిన్నాయి. నాడీ కణాలు దెబ్బ తిన్నాయి కాబట్టి, ప..మూలు ఆపరేషన్ల ద్వారా చూపు తెప్పించలేం''

''మరి నువ్వు ఏం చేద్దామను..ంటున్నావు'' అన్నాడు థామస్. అతని గొంతులో కూడా ఏదో ఆశ ధ్వనిస్తోంది.

''అదే చెప్పబోతున్నాను. సు..త కంట్లో లెన్స్, రిసెప్టార్లు సరిగా లేకపోయినా సరే-ఆమె ఆప్టిక్ నెర్వ్-అంటే కే..ల్ సరిగానే ఉంది. ఇదిగో..ఈ ..్కానింగ్ ఫోటోలో కనిపిస్తోంది. చూడు. అం.. ఆ నెర్వ్ ద్వారా సిగ్నల్స్ మెదడును చేరుకోవడం బాగానే జరు..తోంది. కానీ ఎటొచ్చీ సిగ్నల్స్ తయారు చేసే ఏర్పాటే ఆ.. కంట్లో లేదు. కాబట్టి మనం ఆ నరానికి నేరుగా ..గ్నల్స్ అందించగలిగితే..'' ఆగాను.

థామస్ అర్థమైనట్టు చూశాడు

''మనం బయట కనబడే దృశ్యాన్ని నేరుగా సిగ్నల్స్‌గా మార్చగల గాలి. ఆ సిగ్నల్స్‌ని కంటికి సరిపోయే ఫ్రీక్వెన్సీకి మార్చాలి అవునా'' అన్నాడు.

''అవును థామస్. సరిగ్గా ఊహించావు. ఈ విషయంలో నీ సహాయం కావాలి''

''ఎలాగ..అలాంటి ప్రయోగ.. చేయాలంటే చాలా రిస్క్''

''థామస్..నువ్వు నీ ఎలక్ట్రా..్ పరిజ్ఞానంతో సహాయం చేయ..గలవు. ఆపరేషన్ సంగతి నేను చూ..కుంటాను''

''సరే. నీకెలాంటి వస్తువులు ..వాలి?''

''ముందుగా ఒక చిన్న వీడి..యో కెమెరా. చిన్నగా అంటే ..గగిం..జంత చిన్నగా ఉండాలి. దాన్ని క..ళ్ళజోడు వెనుక అమర్చవచ్చు. ..తరువాత ఒక చిన్న చిప్, కంటికి సరిపడే ఫ్రీక్వెన్సీతో ప్రతిబింబాలను సి..గ్నల్స్‌గా మార్చేది''

కావలసిన వివరాలు తీసుకు.. థామస్ వెళ్ళిపోయాడు.

అతను వాటిని సిద్ధం చేయ..డు. అందులో సందేహం లేదు.

ఇక రిస్క్ సంగతి-

ఆపరేషన్ సక్సెస్ అయితే ..సునీత చూడగలుగుతుంది. ..ందరిలా స్పష్టంగా కాకపోయినా కొద్దిగానైనా..సరే. ఒకవేళ ఆపరేషన్ విజయవ..తం కాకపోతే కొత్తగా వచ్చే నష్టం ఏమీ లే.. అనెస్థీషియాతో వచ్చే రిస్క్ ఏ ఆ..పరేషన్‌కయినా ఒకటే. అయినా - నా ఆల..నా విధానంలో ఏమయినా లోప..ుందా? తేల్చుకోలేకపోతున్నాను.

ఆరోజు సాయంత్రమే-నాకు ..లిసిన సీనియర్ సర్జన్స్‌నీ, ప్రొ..ఫెసర్స్‌నీ కలిసి నా ఆలోచన చెప్పాను.

నా విశ్లేషణ అంతా విన్న తర..ాత వారంతా అభినందించారు.


కాని వాళ్ళు భయపడిందొక..

ఇలాంటి ప్రయోగాన్ని నా భ..్య మీద చేస్తున్నందుకు!

★★★

నాతో బాటు థియేటర్‌లో థ..మస్ కూడా ఉన్నాడు.

ఆపరేషన్ థియేటర్‌లో ఆక్సి..న్ సిలెండర్స్‌తో బాటు ఈసారి కంప్యూటర్‌ని కూడా పెట్టాం.



థామస్ తన పరికరాలను దానికి కనెక్ట్ చేసి సిద్ధంగా ఉన్నాడు.

మత్తు పూర్తిగా ఎక్కినట్టు అనెస్థిటిస్ట్ సూచన ఇవ్వగానే నేను ఆపరేషన్ ప్రారంభించాను.

నేను ఆపరేషన్ చేస్తోన్నది నా భార్యకు అన్న ఆలోచన రాగానే..స్కాల్పెల్ పట్టుకొన్న చేయి కొద్దిగా వణికింది.

కనుగుడ్డు మీద చిన్న కోత..

తెల్లని ద్రవం బయటకు వచ్చింది..అక్వియస్ హ్యూమర్!

ఫోర్‌సెప్స్‌తో ఆ ఖాళీని మరింత పెద్దది చేశాను.

స్టెరిలైజ్ చేయబడిన చిప్‌ని జాగ్రత్తగా ఆప్టిక్ నెర్వ్ బయలుదేరే చోట పెట్టి మైక్రోఫిలమెంట్‌తో కుట్లు వేశాను. దాన్ని మరో సూక్ష్మమైన ఫిలమెంట్‌తో వీడియో కెమెరాకు అమర్చిన కేబుల్‌కి కలిపాను.

ఆపరేషన్ పూర్తయింది.

సునీత మత్తు నుండి తేరుకున్నాక....

థామస్ ఆమె 'కన్ను'లోకి లైటును ఫోకస్ చేశాడు.

వీడియో కెమెరాలో సిగ్నల్ ఉత్పత్తి అయింది.

అది చిప్‌ను చేరుకుంది. అంతవరకు కంప్యూటర్‌లో తెలుస్తోంది..తర్వాత?!

సునీత మొహం ఇదివరకటిలా నిర్మలంగా లేదు..

ఏదో ఉద్వేగ్నతతో నిండిపోయి ఉంది!

★★★

ఉపసంహారం:

మా ఇంటి బయట లాన్‌లో కూర్చుని ఉన్నాం.

ఎదురుగా మా పాప..పూర్తి డాన్స్ డ్రస్‌లో.

ఆమె అడిగిన బర్త్ డే గిఫ్ట్ దొరికినందుకు ఆమె ముఖం ఆనందంతో వెలిగిపోతోంది.

ప్రక్కనే ఉన్న స్టీరియో లోంచి మృదంగ ధ్వని ప్రారంభమయింది.

నృత్యంతో...

శృతులూ...జతులూ...గతులై...

అమందానందం అనంత జలపాతమై...

మేమిద్దరమే ప్రేక్షకులమై!

★

(ఈ కథ రాస్తోన్న సమయానికి-ఇలాంటి ప్రయత్నంతో దృష్టి తెప్పించవచ్చా అన్న విషయంపై 'బాల్టిమోర్' లాంటి కొన్ని ప్రదేశాలలో పరిశోధనలు జరుగుతున్నాయి. అలాగే-వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో-అసలు అలాంటి చిప్పులు శరీరంలో ఉంచవచ్చా, లేదా అన్న అంశం మీద చర్చలు జరుగుతున్నాయి. ఈ పరిశోధనలు ఒక రూపం ధరించడానికి మరికొన్ని సంవత్సరాలు పట్టవచ్చు. ఏది ఏమైనా-దృష్టి ఉన్న వారికీ, లేని వారికీ..ఎవరికైనా..ఆత్మజ్ఞానంతో కూడిన ఆత్మవిశ్వాసమే..మూడో నేత్రం!)